# మునిమాణిక్యం నరసింహారావు

# కలహాకారణము



భార్యాభర్తల మధ్య కలహాలెందుకొస్తుంటాయి? గండ సంధిలో వివాహం జరిగినందున, రవి, బుధులిద్దరూ 'నీ భర్తతో పోట్లాడు, పోట్లాడు' అని పోరు పెడుతుంటే, పాపం భార్య అయిన ఆ అమ్మాయి ఏం చేస్తుంది మరి!

హాస్యానికి కావ్య గౌరవం కలిగించిన మునిమాణిక్యం వారి దాంపత్యోపనిషత్తును, దంపతులైనవారు కానివారూ కూడా పఠించాలి.

— ఎడిటర్

ఈ కలహాలు ఎందుకొస్తవి అంటే అనేక కారణాలవల్ల వస్తవి. సాధారణముగా అన్నిటికీ చెప్పే కారణమే. మనకర్మ అనేది, దీనికి కారణంగా చెప్పవచ్చు. కర్మ— సంచితకర్మ అనుభవింపక తప్పదు. అన్తఃకరణము క్రోధ లోభాదులనెడి రజోగుణ వికారాత్మకమైనపుడు బుద్ధి వికలత చెంది, ఇల్లాంటి తగవులకు కారణభూతమగుచున్నది అని వేదాంతులు అంటారు.

సాముద్రిక శాస్త్రవేత్తలను అడిగి చూచాను. ఏమండీ! ఈ లోకంలో కొన్ని కుటుంబాలలో మొగుడూ, పెళ్ళామూ అయినవాళ్ళు, ఇల్లాగ పోట్లాడుకుంటూ ఉంటారు—దీనికి మీ శాస్త్రరీత్యా కారణం ఏమిటి?" అని!

ఆయన ఆలోచించి పుస్తకాలు తిరగేసి, తల ఊపి చివరకు ఇట్లా అన్నాడు: "దీనికంతా కారణం ఒకటే ఉందండి, స్త్రీకి కంఠంమీద తిలకాకృతిగల పుట్టుమచ్చ ఒకటీ, హస్త మధ్యంలో త్రిశూలం ఒకటీ ఉండాలె. రెండూ ఉంటే మరీ మంచిది. రెండూ లేకపోతే అధమం ఈ రెండిట్లో ఏ ఒకటి అయినా ఉండాలె. ఈ గుర్తులులేని స్త్రీలను పెండ్లాడడమువల్లనే ఈ తిప్పలు వస్తున్నవి. ప్రతివాళ్ళతోనూ మొత్తుకుంటూనే ఉన్నా. పిల్లకు ఉండవలసినవన్నీ ఉన్నవేమో చూచుకొని మరీ పెళ్ళాడండర్రా అని! కాని ఈ ముసలివాడిమాట చెవిని పెట్టేవాళ్ళే కనబడలేదు. ఈ గుర్తులులేని స్త్రీ కలహములయందు ప్రీతికలదై భర్తయందు గౌరవము లేనిదై ఉంటుందని శాస్త్రంలో స్పష్టంగా చెప్పనే చెప్పాడండీ!"

ఈ మాటలు వినేసరికి నాకు జ్ఞానోదయం అయింది. "అరి దీని దుంపతెగ! ఇది కాబోలు కారణం! ఎందుకా! ఎప్పుడూ పోట్లాడుతుందీ అని ఆశ్చర్యపడేవాడినేగాని ఇన్నాళ్ళబట్టీ ఈ సంగతి తెలుసుకొన్నాను కాను" అనుకొని గబగబా ఇంటివైపు పరుగెత్తసాగాను.

"ఏమిటయ్యా! ఏమిటా తత్తరపాటు! ఎక్కడికీ?" అని అడిగాడు ఆయన.

"మా ఆవిడకు మీరు చెప్పేనవన్నీ ఉన్నాయో లేదో చూద్దామని వెడుతున్నాను" అన్నాను.

ఆయన నవ్వి "మీ ఆవిడ నీతో పోట్లాడుతుందనే అన్నావు కాబట్టి ఇంక ఏమీ చూడనక్కరలేదు. పోట్లాటలు ఎట్లాగూ ఉన్నవి కాబట్టి ఆ గుర్తులు లేనట్టే లెక్క. ఉండడానికి శాస్త్రం ఏమాత్రం ఒప్పుకోదు. కాబట్టి నీవు

యివ్వడు చేసేది ఏమీ లేదు. ఊరుకో" అన్నాడు.

నేను కొంచెం విచారంగా చిక్క ముఖం పెట్టి నుంచుని, చూడండి, అవి లేవు అన్నారా! మరి అవి పుట్టు కొచ్చే అవకాశం ఏదైనా ఉందాండీ" అని అడిగాను.

ఆయన జాలిపడి "అట్లాంటిది ఏమీ కుదరదు బాబూ! వుట్టుమచ్చలంటేనే వుట్టుకతో వచ్చినవి అన్న మాట. వుట్టించడానికి వీలున్నవి వుట్టుమచ్చలు కానేరవు! పచ్చబొట్లు చూశారూ, అవి వుట్టుమచ్చలకు చాలా సన్నిహితంగా ఉంటవి. అవి పొడిపించి చూడండి" అన్నాడు.

"బాబూ! ఈ విషయం ఇల్లాగ అయి పోయిందా అండి. నాకు కాకపోయినా ఇతరులకో చెప్పడానికైనా పనికివస్తుంది ఆ జ్ఞానము. ఇంకా పిల్లకు ఏమేమి ఉండాలో చెప్పండి" అని ప్రాధేయపడ్డాను.

మిగతావన్నీ మామూలేనయ్యా! కాకపోతే, 'సూక్ష్మబింబారుకోష్ఠీ ఛ నిజకాన్తాను రాగిణీ' అన్నాడు కాబట్టి పెదవులు దొండపండువలె ఎర్రగా ఉన్నవా, లేవా అని చూచుకోవడమున్నూ 'నిమ్న నాభిశ్చ సుముఖీ' అన్నాడు కాబట్టి బొడ్డు లోతైనది అయి ఉండేటట్లు చూచుకోవడమున్నూ- ఈ రెండూ కూడా ముఖ్యమూ" అని విసుక్కుని నన్ను పంపివేశాడు.

అందుకని పిల్లను చేసుకోపోయే ముందు పిల్ల హస్తాన్ని, కంఠాన్ని కాస్త బాగా పరీక్షించి, ఈ గుర్తులు ఉంటేనే చేసుకోండిరా బాబూ అని యువకులైన వాళ్ళకు మళ్ళీ నేను చెపుతున్నాను.

ఇంకొక విషయం కూడా ఉన్నది. "వృతకేశా పతింద్వేష్టి' అన్నాడు. అంటే కుటిల కుంతల అయిన స్త్రీ పతిని నిర్లక్ష్యము చేస్తుందీ అని, కాబట్టి ఆ విషయం కూడా చూచుకోవడం మంచిది.

ఇల్లాగే ఏయే రేఖలు, వంపులువుంటే సుగుణవతి అవుతుందో చూచుకొని, ఉండవలసినవన్నీ ఉంటేనే ఆమెను భార్యగా గ్రహించవలసి ఉంటుంది.

అయితే, ఈ ఒక్క సాముద్రికం చూస్తే చాలదు, ఇంకా అనేక శాస్త్రములవలన లభించే జ్ఞానము అవబడే వెలుగులో పిల్లను పరీక్షించాలి.

జ్యోతిశ్శాస్త్రరీత్యా వచ్చిన పొరపాట్లు కూడా ఈ గృహకలహ కారణం అవుతున్నవి.

భార్యయొక్క జాతకచక్రం వేయించిచూస్తే ఈ పోట్లాటలు ఎందుకు వస్తున్నవీ యిట్టే తెలిసిపోతుంది.

లగ్నాన్ని గురు బుధులు చూస్తుంటేనేగాని పిల్లలకు మృదు స్వభావమూ, సరళ వాక్కూ, సాధువర్తనమూ అలవడదు. ఇదొకటి చూచుకోవాలె. పెళ్ళాం జాతక లగ్నంపై ఎవరెవరి దృష్టి ఉన్నదీ, ఎవరిది లేనిదీ కూడా చూచుకోవాలె. ఉండవలసిన గ్రహాలదృష్టి ఉండకపోతే తిప్పల తప్పవు. ఇది చూచుకోకపోబట్టే నాకు నానా తిప్పలు వచ్చినయి, చూచుకోవలసింది ఎవరి దృష్టి ఉన్నదని!

ఇంకో విషయం ఏమిటీ అంటే ఇంద్రుని యాజమాన్యములోని జ్యేష్ఠా నక్షత్రము నాల్గవ పాదములో గండసంధిలో చంద్రుడు ఉండగా వివాహము జరిగితే ఆ దంపతులు బ్రతికి ఉన్నన్నాళ్ళూ పోట్లాడుకొంటూ ఉండటము తప్పదుట!

మరొకటి ఏమిటీ అంటే సప్తమ శుద్ధి లేని వివాహం జరుగకూడదు. సప్తమ భావంలో ఇంద్రుడుఉంటే సప్తమ శుద్ధి లేదన్నమాట. అటువంటి లగ్నాన వివాహం జరిగితే జీవితంలో భార్యతో కలహాలు తప్పవు.

వరుణుడు కేంద్రంలో ఉండి, రవి బుధులు ప్రబలులై ఉండడము కూడా పెద్ద దోషము. అట్లాంటప్పుడు ఆ జాతకురాలు భర్తను నిర్లక్ష్యము చేయు గుణముకలదై ఉంటుంది.

ఆ పిల్లను అన్నా ఏమీ ప్రయోజనం లేదు. ఆ పిల్లమటుకు ఏమి చేస్తుంది! గండసంధిలో వివాహమైందాయే. రవి బుధులు ముడ్డిమీద తంతూ ఉంటిరి. ఇక భర్తతో పోట్లాడక మరి ఎవరితో పోట్లాడుతుంది పాపం!

మునిమాణిక్యం నరసింహారావు

"దాంపత్యోపనిషత్తు" నుంచి

142 పేజీలు, వెల రూ. 35/-, ప్రతులకు శ్రీ మానస పబ్లికేషన్స్, విజయవాడ-2



50 ఏళ్ళకు పైన అందమైన పాదాల యొక్క సుందర రహస్యం!

ఆయుర్వేదిక్ ®
లింక్
ఆయింట్‌మెంట్

లింక్, ఏళ్ళతరబడి అతి జాగ్రత్తగా చేయబడిన పరిశోధనల తరువాత అభివృద్ధిచేయబడిన ఒక ఆయుర్వేదిక్ తయారీ. ఇది పాదాల పగుళ్ళకు అతి గుణవంతమైన నివారిణిగా ఋజువు చేయబడింది. లింక్ శీఘ్రంగా పనిచేస్తుంది, వాడటం అతి తేలిక ఇంకా ప్రక్క ప్రభావములుండవు! నిరంతరం లింక్ ఆయింట్‌మెంట్‌ని వాడటం వలన, మీ పాదాల చర్మం ఆరోగ్యవంతంగా ఉండటమే కాకుండా ఇన్‌ఫెక్షన్స్ నుంచి దూరంగా ఉంచుతుంది కూడా!




ఆయుర్వేదిక్ **లింక్**
ఆయింట్‌మెంట్

అందం ఉంటుంది మీ పాదాలవద్ద!

లింక్ లేబ్ ప్రైవేట్ లిమిటెడ్
రిజి. ఆఫీ: 87 & 88, స్వప్నలోక్ కాంప్లెక్స్,
ఎస్.డి. రోడ్, సికింద్రాబాద్-500 003. Ph: 849146

అనువాద కథ

# ఫోటో

మూలం: కమలాదాస్ అనువాదం: ఎల్.ఆర్. స్వామి

"ఎవరో వచ్చారండీ అమ్మగారూ"

"ఐతే వాళ్ళు వచ్చేసారన్నమాట!" చదువుతున్న పత్రిక మంచము మీద పడేసి లేచింది మంత్రి గారి భార్య. "నా ఖర్మ సాయంకాలం అంతా వీళ్ళతో గడపవలసిందే. ఛీ...ఛీ...పరమ బోరు" విసుక్కుంటూ బయటకు నడిచారు ఆవిడ.

– తన స్టెనోనీ, అతని భార్యనీ రాత్రి భోజనానికి పిలుస్తానని, మంత్రిగారు అంటూ వుంటే ససేమిరా ఒప్పుకో లేదు అతని భార్య. కానీ మంత్రిగారు ఆవిడ మాటలు అస్సలు ఖాతరు చెయ్యలేదు. ఆరోజే వాళ్ళు డిన్నరుకి వస్తారని, తయారుగా వుండమని ఖచ్చితంగా చెప్పేసారు.

నాజూకుగా, అందంగా కనబడిన అమ్మాయి మంత్రిగారి భార్యని ఆకర్షించింది. ఎర్రంచుల తెల్ల చీరలో మెరసిపోతున్న ఆ అమ్మాయిని అలాగే చూస్తూ వుండిపోయారు ఆవిడ.

"కూర్చోండి" నవ్వటానికి ప్రయత్నిస్తూ అన్నారావిడ "ఆయన వచ్చేస్తారు".

వాళ్ళు కూర్చున్నారు. ఎదురుగా వున్న సోఫాలో కూర్చున్నారు ఆవిడ, ఓ ప్రతిమలా.

నిజము చెప్పాలంటే మంత్రిగారి భార్య మంచి కలువుగోలు మనిషి గానీ, ఆ కలువుగోలుతనము ఆవిడ సమానులతోనే. ఇతర మంత్రుల భార్యలుగానీ, ప్రధాన మంత్రిగారి భార్యగాని వచ్చినప్పుడు చాలా చలాకీగా వుంటారు ఆవిడ. తన భర్త దగ్గర స్టెనోగా పనిచేసే అతని భార్యతో మాటలు కలపటానికి ఆవిడ యిష్టపడలేదు.

"మేము కొద్దిగా తొందరగానే వచ్చేసాము" స్టెనో అన్నాడు.

మంత్రిగారి భార్య ఏమీ అవలేదు. తన బంగారు పళ్ళు కనబడేలా ఓసారి నవ్వేరు. ఆ తర్వాత మనస్సులో గొణుక్కున్నారు. "అవును మరి. బహుశః సాయంకాలం టీకూడా యిక్కడే తాగవచ్చని అనుకున్నారు కాబోలు. ఇంకా ఏడు గంటలైనా కాలేదు. కనీసం మూడు గంటలైనా గడపాలి వీళ్ళతో."

పనిపిల్ల టమోటా జూస్ తెచ్చి బల్ల మీద పెట్టింది.

"తీసుకోండి" ఆవిడ అన్నారు.

ఓ నిమిషం గడచిపోయింది.

"నీ పేరు ఏమిటి?" ఏదో అడగాలి కదా అని అడిగేరు ఆవిడ.

"అన్నపూర్ణ"

"ఏమిటది? నాకు నాలుక తిరగటం లేదు. ఆ మదరాసీ పేరుతో నేను పిలువలేను. నేను నిన్ను మిస్సెస్ రావ్ అని పిలుస్తాను".

ఆవిడ ఏదో జోక్ చెప్పినట్టు నవ్వేడు అన్నపూర్ణ భర్త. అన్నపూర్ణకి ఏమీ అర్థం కాలేదు. భర్తవైపు అదోలా చూసింది కళ్ళు పెద్దవిచేసి.

మంత్రిగారు వచ్చేలోగా వాళ్ళ గురించి చాలా వివరాలు సేకరించింది మంత్రిగారి భార్య. వాళ్ళు పుట్టిన ఊరు, వాళ్ళ చదువులు, వాళ్ళ తల్లిదండ్రులు, వారి ఉద్యోగాలు అన్నీ కనుక్కున్నారు ఆవిడ. అయినా టయిము ఎనిమిది కూడా

